# నేను తప్పు చేస్తున్నానా?

పి. ఇందిరాదేవి

ఏమిటో అశాంతిగా వుంది. నిద్ర పట్టక ప్రక్క మీద పిచ్చిగా అటు ఇటు దొర్లసాగాను. ఈ రాత్రి నిశ్శబ్దంలో - వంటరితనం- నన్ను నిద్రకు దూరం చేసింది. బయట హోరున వర్షం పడుతున్న శబ్దం. నాకు వర్షపు రాత్రులంటే ఎంతో ఇష్టం. ముఖ్యంగా రాత్రి పూట వర్షం పడుతున్నప్పుడు- వర్షపు శబ్దం వింటూ అందమైన కథలకి రూపకల్పన చేయటం ఇంకా ఇష్టం.

నిద్ర పట్టక అశాంతిగా వున్న నేను- బెడ్ మీద నుంచి లేచి కిటికిలో నుంచి బయటకు చూశాను. స్ట్రీట్ లైట్ వెలుతురులో - వర్షపు ధారలు - వెండి ధారలుగా కనపడుతున్నాయి.

అన్నిటికంటే భయంకరమైనది వంటరితనం. అప్పుడప్పుడు వంటరితనం కోరుకోవటం సహజం. కాని- అందమైన వెన్నెల రాత్రులు, వర్షపు రాత్రులు, చలి రాత్రులు మనసుని- శరీరాన్ని స్పందింపచేసే ఈ రాత్రులలో - వంటరితనం మహా నరకం.

నా జీవితంలో - అందమైన రాత్రులు ఎన్నో వృధా అయిపోయాయి. ఎన్నో మధుర స్మృతులు మిగల్చ వలసిన లేదా గుర్తు తెచ్చుకోవలసిన ఆ రాత్రులు - ఏ మధుర స్మృతులు లేకుండా గడిచిపోతున్నాయి, కావా లని నా జీవితాన్ని - ఇలా వంటరిగా చేసుకోలేదు. పరిస్థితులు చేశాయి.

మళ్ళీ నన్ను స్పందింపచేసే వ్యక్తి నా జీవితంలో తటస్థపడతాడా? లేదా? అన్న ప్రశ్న ఎన్నిసార్లు నాలో నేను వేసుకున్నాను. దానికి సమాధానం లేదు.

నాలో అందం వుంది, యవ్వనం వుంది. అంద మైన ఆలోచనలు వున్నాయి. అంతకంటే నా భావాలు కాగితం మీద పెట్టి నిర్భయంగా వ్రాయాలనుకున్నది వ్రాయగల ధైర్యం వుంది. అలా వ్రాసినవి ప్రచురణకి అర్హత పొందినవి వున్నాయి.

నా అందం చాలా మందిని ఆకర్షిస్తుందని నాకు తెలుసు. ఇద్దరు, ముగ్గురు నా దగ్గర తమ కోరికను బయట పెట్టుకున్నా- వార్ని సున్నితంగా మందలించి తిరస్కరించాను. కారణం- మనిషికి ఆకర్షణ- అందమే కాదు. అందమైన మనసు కూడా.

నేను ఎవరితోనన్నా నిర్భయంగా మాట్లాడతాను. చెప్పాలనుకున్న విషయం ఏ బెదురు లేకుండా చెపు తాను. సెక్స్ గురించే కాని- రాజకీయాల గురించే కాని- ఏ పేరు ప్రఖ్యాతులు వున్న రచయిత- రచయిత్రిల గురించే కాని- మంచి-చెడు ఏది చెప్పాలనుకుంటే అది చెప్పగలుగుతాను. 'అయ్యో! నేను ఇలా మాట్లాడు తున్నానే- వింటున్న వాళ్ళు ఏమనుకుంటారో!' అని మాత్రం అనుకోను. నాకు వున్న స్నేహితులు ఆడ వాళ్ళు, మగవాళ్ళు సమానంగా వున్నారు. అందరి తోను ఒకే విధంగా ప్రవర్తిస్తూ వుంటాను.

ఇటీవల - నాజీవితంలో హఠాత్తుగా మార్పు వచ్చింది. ఎన్నాళ్ళుగానో నాతో ఓ వ్యక్తి పరిచయం పెంపొందించుకుంటున్నాడు. అతను పరిచయం అయిన క్షణం నుంచే ఎంతో ఆత్మీయుడయినట్లు అనిపించసాగింది. తరచు అతనిని కలుసుకోవటం జరిగింది. అతను సంఘంలో చాలా పలుకుబడి కల వ్యక్తి. అతని గురించి నేను తరచుగా ఆలోచిస్తూండ గానే- హఠాత్తుగా జరిగిందా సంఘటన? ఆ సంఘటన నా జీవితాన్ని ఏ విధంగా మారుస్తుందో చెప్పలేను. నాకు నిద్ర పట్టకపోవటానికి కారణం కూడ అదే అనుకుంటాను. నా మనసుని, శరీరాన్ని కూడా స్పందింపచేయగల వ్యక్తి అతడే అని ఇప్పుడే తెలుస్తుంది. అతను తన అభిప్రాయం, తన కోరిక తెలిపిన విధానం నన్ను ఆశ్చర్యంలో ముంచింది. అతడికి నా మీద ఇన్నాళ్ళ మంచి అటువంటి అభిప్రాయం వుందని అనుకోలేదు. అతని మాటలలో -నాతో స్నేహం పెంచుకోవాలనే కోరిక వుందని తెలుసు. కాని ఆ కోరికకి 'నాంది' ఈరోజు అవుతుందని అనుకోలేదు.

నేను ఏ వ్యక్తులతో పరిచయం పెట్టుకున్నా వాళ్ళ పర్సనల్ లైఫ్‌లోకి మాత్రం వెళ్ళకూడదని నిశ్చ యించుకున్నాను. మగవాళ్ళు. అందులో పెళ్ళి అయిన మగవాళ్ళతో- నా పరిచయం ఎక్కువ కాకూడదని, నా వలన- ఆ భార్యా భర్త మధ్యలో మనస్పర్థలు రాకూడదని కోరుకునేదానిని, కారణం నేను వంటరిదానిని, అంద మైనదానిని. వంటరి ఆడదంటే- అందిరికి అందు బాటులో వుంటుందని చాలా మంది అభిప్రాయ పడుతుంటారు. ఆ



## తెల్ల మచ్చలకు చికిత్స



తీవ్రమైన ఒక పరిశోధన తరువాత తెల్ల మచ్చలను బాగుచేసేందుకుగాను మా మందు కనిపెట్టబడింది. చికిత్సను గమక పూర్తిగా పొందితే మచ్చల రంగుమారి శరీరానికి మును పటి రంగు తిరిగి వస్తుంది.

జబ్బు మొదళ్ళలో నుండి కూడా పూర్తిగా నయమౌతుంది. మీరు నిరాశ చెందినట్లయితే తప్పకుండా ఈ చికిత్సను పొందండి. మా చికిత్సను పూర్తిగా పొందినట్లయితే ప్రచారణకై ఒక ఫైల్ ఉచితంగా ఇవ్వబడుతుంది. రోగుల వయస్సుతోసహా జబ్బు పూర్తి వివరాలను వ్రాయండి.

### తెల్ల వెంట్రుకలు మరియు వెంట్రుకలు రాలిపోవుట

జుట్టును డై చెయ్యనవసరం లేదు. మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్ల వెంట్రుకలు మామూలు నలుపు రంగులోనికి మారి స్థిరంగా నిలుస్తాయి. జుట్టు రాలిపోకుండా కాపాడి జుట్టురాలిన ప్రదేశాన కొత్తజుట్టు వస్తుంది. ఇది మెదడును చల్లపరుస్తుంది. ఒక కోర్సులో 3 ఫైల్స్ ధర రూ. 80/- పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం.

**Shyam Ayurved Bhavan(W.A.)**
**P.O. Katri Sarai (Gaya)**



## దాంపత్య జీవితాన్ని ఆనందించండి



బాల్యంలో చేసిన పొరపాట్లకు లేక మరి ఏ ఇతర కారణాలకు గాని లోనై సిగ్గుతో మీ బల హీనతను ప్రదర్శించలేక దాంపత్య జీవితంలో ఎటువంటి ఆనంద భరితమైన సుఖాన్ని అనుభవించలేక పోతున్నారా...? అయితే రహస్యమైన మీ జబ్బుయొక్క పూర్తి వివరాలను వ్రాయండి. దాంపత్య జీవితంలోగల నిజమైన సుఖాన్ని అనుభవించేందుకు సలహాలను పొందండి.

**SHYAM AYURVED BHAVAN (A/GR)**
**P.O. KATRI SARAI (GAYA)**


అభిప్రాయం నిజం కాకూడదని నేను ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ వుండేదానిని. ఎటు వంటి బలహీనమైన పరిస్థితి రాకూడదని కోరుకునే దానిని. నా కోరికలకి విరుద్ధంగా జరిగింది.

అతడు పెళ్ళి అయిన వ్యక్తి. భార్యా బిడ్డలతో - సుఖ సంతోషాలతో గడుపుతున్న వ్యక్తి- అతడు వెలిబుచ్చిన కోరిక- నన్ను ఇప్పటికి - నిద్రకి దూరం చేసింది.

నన్ను నేను కఠినంగా శిక్షించుకుంటున్నాను. ఎందుకలా చేయటం. ఏమో తెలీదు–అతడు అన్న మొట్టమొదటి మాట. ఎంత నిర్భయంగా చెప్పగలి గాడు.

"నాకు నువ్వు కావాలి. నీతో సెక్స్ కావాలి!"

"వ్వాట్!!" ఆశ్చర్యంతో అదిరిపడ్డాను.

"యస్! నేను అబద్ధాలు చెప్పి నిన్ను మోస పుచ్చటం లేదు. అసలు నాకే తెలీదు- నిన్నింతగా ఎందుకు కోరుకుంటున్నానో! నాకు భార్య వుంది. పిల్లలు వున్నారు. వాళ్ళతో నా జీవితం '2' దశాబ్దాలు గడచిపోయింది. ఇప్పుడు ఈ కోరిక ఏమిటని నీవు ఆశ్చర్యపోవచ్చు. అసలు నాకే ఆశ్చర్యంగా వుంది. వింటున్నావా? మిమ్మల్నే" అతడు చెపుతున్నాడు. నా చెవులు అతని మాటలు వింటున్నాయి. 'నువ్వు', 'మీరు' అంటూ మధ్య మధ్యలో మాట్లాడుతూ ఏవేవో చెపుతూ మర్యాద ఉట్టిపడే స్వరంతోనే అంటు న్నాడు. నన్ను ముట్టుకోలేదు. నా చేయి తన చేతిలోకి తీసుకుని- ఉద్వేగం నిండిన కంఠంతో చెప్పలేదు.

నేను ఆలోచిస్తున్నాను. అతడికి నా మీద ఎందుకు కోరిక కలిగింది? నేనెప్పుడూ - అతడితో అతి చనువు ప్రకటించలేదు. వెకిలి వేషాలు వేయలేదు. కాని- అతడు తన కోరిక ఎంత నిర్భయంగా చెప్పగలి గాడు. నేను అడిగాను.

"నా మీద మీకు అలాంటి కోరిక ఎందుకు కలిగింది?" చాలాసేపటికి మాట్లాడగలిగాను.

"ఒక మనిషి మీద కోరిక ఎందుకు కలిగింది? అంటే సరిగ్గా సమాధానం చెప్పలేము. ఎదుటి వ్యక్తి లోని కొన్ని ప్రత్యేకతలు కావచ్చు. లేదా ఇద్దరి మధ్యా ఏర్పడ్డ ఆత్మీయత కావచ్చు. నిన్ను చూసిన మొట్ట మొదటి క్షణం ఎంతటి అద్భుతమైనదో కాని- అప్పటి నుంచి నా మనసు నీ వైపు అయస్కాంతంలా ఆక ర్షిస్తుంది. నాకు నీవు చాలా దగ్గర వ్యక్తివి అనిపిస్తోంది. ఎంతోకాలంగా నాకు తెలీకుండా సాగుతోన్న అన్వే షణలో- ఈనాడు నీవు దొరికినట్లుగా వుంది. నిన్ను చూసినప్పటి నుంచి - నాకు కావలసిన 'నా' వ్యక్తి లభ్యమయినట్లుగా వుంది. నేను ఎన్నో నెలలుగా ఆలోచించిన తరువాతనే- నా ఈ కోరిక నీతో చెప్పగలిగాను" అన్నాడు. పెన్నుతో కాగితం మీద గీతలుగీస్తూ.

"నేను ఒప్పుకుంటానని అనుకున్నారా?" అతని వంక చూస్తూ అడిగాను.

"లేదు- నీవు ఒప్పుకుంటావనే నమ్మకం నాకే మాత్రం లేదు" చెప్పాడు.

"మరి??" ఆశ్చర్యంగా అడిగాను.

"నా కోరిక తెలపడంలో తప్పు లేదని నాకు తెలుసు" మృదువుగా నవ్వుతూ అన్నాడు.

"మీ కోరికను బయటపెట్టి- నన్ను ఇబ్బందిలో పెట్టారు" చెమట పట్టిన అరచేతులని కర్చీఫ్‌తో తుడుచుకుంటూ చెప్పాను.

ఆ పరిస్థితి నాకు చాలా అశాంతిని కలిగించ సాగింది.

"ఇందులో ఇబ్బంది ఏముంది? ఒక్క విషయం గుర్తుపెట్టుకో! నీవు రచయిత్రివి. రచనలు చేసేవాళ్ళు మిగతా వాళ్ళకంటే ఎంతో విభిన్నంగా ఆలోచిస్తారు. నేను విడమరచి నీకు ఏ విషయం చెప్పనక్కరలేకుం డానే నీకు ఆలోచించే పరిజ్ఞానం వుంది. మనం చెప్పవలసిన విషయం చెప్పాలనుకున్న సమయంలో- చెప్పలేకపోతే- ఇంక జీవితకాలంలో చెప్పలేము. నావలన నీకు ఎటువంటి ఇబ్బందికరమైన పరిస్థితి రాదు. నీవు ఆలోచించుకో! నా కోరిక తీర్చటం నాకు ముఖ్యం కాదు. కాని- మన ఈ బంధమే అంటావో; స్నేహమే అంటావో మన జీవితాంతం వరకు వుండాలని కోరు కుంటున్నాను. కోరిక అనేది ఒక సెక్స్‌కే పరిమితం కాదు. మనసు, శరీరం రెండూ కావాలి నాకు. 'ప్రేమ మనసుని కోరుతుంది, మనసు శరీరాన్ని కోరుతుంది' నీవు అందంగా వున్నావని, నీ అందాన్ని ఒకరోజు నా స్వంతం చేసుకోవాలని నేను అడగడం లేదు. నాకు నువ్వు కావాలి. నీతో సెక్స్ జీవితం కావాలి. అది జీవితాంతం వరకు వుండాలి. ఏవేవో ప్రేమ కబుర్లు చెప్పి నిన్ను మాయ మాటలతో లొంగదీసుకుని అనుభవించటం కాదు. 'బి ఫ్రాంక్'. నాకు కావల సింది నేను అడిగాను" చెప్పి రిలాక్స్‌గా కూర్చున్నాడు.

ఎంతసేపటికి నా ఆలోచనలు ఒక దరికి చేరటం లేదు. నాతో జీవితం ముడిపెట్టుకున్న వ్యక్తి- నన్ను నిర్దాక్షిణ్యంగా నడిరోడ్డు మీద వదిలి వెళ్ళాడు. అతడిని మరచినా మనసులోంచి పూర్తిగా తీసేయటానికి చాలా కాలం పట్టింది. కొత్తలో నేను అతడిని మరచిపోవ టానికి చేసిన ప్రయత్నాలు, ఆ కష్టాలు నేను ఎప్పటికీ మరచిపోలేను. ఇప్పుడిపుడే మనుషులలో పడుతు న్నాను. 'కాలం' నా జీవితం మీద ఘోరంగా దెబ్బ తీసింది.

కొన్నాళ్ళు - నా మెడలో 'తాళి' కట్టిన అతడితోనే శాస్త్రోక్తంగా - నా శరీర సంబంధాలు గడిచాయి. అవి మధుర స్మృతులో- బాధాస్మృతులో ఇప్పుడు నాకు తెలియవు. ఎందుకంటే అతడిని పూర్తిగా మరచిపోవ టానికి ప్రయత్నిస్తున్నాను కాబట్టి. యవ్వనంలో వున్న ఆడదానికి- ఆ యవ్వనాన్ని అనుభవించి, ఆస్వాదించే పురుషుడు లభిస్తే- ఆ స్త్రీ జీవితం ధన్యమే! మనిషి జీవితంలో - సెక్స్ ఒక ముఖ్య పాత్ర. అది కాదన టానికి వీలు లేని నిర్వివాదాంశం.

నాకు ప్రపంచ జ్ఞానం అంతగా తెలిసి తెలియని వయసులో - నా మెడలో 'తాళి' వుంది. యాంత్రి కంగా జీవితం గడప సాగింది. 25 సంవత్సరాల పూర్తి యవ్వనంలో - అన్ని అనుభవించాల్సిన అసలు వయ సులో - లోకజ్ఞానం తెలుసుకునేసరికి- అతడు - నన్ను

మానసికంగా కృంగదీసి వెళ్ళిపోయాడు. అతడి కోసం నేను అన్వేషణ ప్రారంభించలేదు. ఇష్టంలేని వ్యక్తులతో గడిపే కంటే - విడిపోయి వుండడమే శ్రేయస్కరం అనిపించింది. అతడి జ్ఞాపకాలు సమాధి చేయటానికి- నన్ను నేను చాలా శిక్షించుకున్నాను.అప్పుడప్పుడు శరీరం పెట్టే బాధ భరించలేక అర్ధరాత్రి 'చలి' గడ గడలాడిస్తున్నా - చన్నీళ్ళతో తల మీద నుంచి స్నానం చేసి- సల సల కాగుతున్న నా శరీరాన్ని- ఆ చన్నీళ్ళతో చల్లబరిచేదానిని.

నేను కోరిక తీర్చుకోవాలంటే- నాకు కావలసిన వ్యక్తులుదొరకక కాదు. ఎవరి జీవితాలలోను నా వలన అపశ్రుతి కలగకూడదని- తిరిగి రాని అద్భుతమైన అందమైన రాత్రులు. కరిగిపోతున్న యవ్వనం. ఎవరిని సాధించాలని, ఏమి ఉద్ధరించాలని ఇలా శిక్షించుకుంటున్నాను అంటే- నేను జవాబు చెప్పలేను.

'కోమా లోకి వెళిపోయిన దానిలా అలా నిశ్శబ్దంగా అయిపోయావు'' నిశ్శబ్దంగా వున్న ఆ గదిలో అతడి కంఠం మృదువుగా వినిపించింది. నేను ఆలోచనలోంచి తెప్పరిల్లి అతడి కళ్ళల్లోకి చూశాను. అవి నిర్మలంగా, ప్రశాంతంగా నన్నే చూస్తున్నాయి. ఆ కళ్ళల్లో- కామంతో నిండిన కోరిక కనపడలేదు నాకు. సహనంగా నీ జవాబు కోసం ఎదురు చూస్తున్నాను అన్నట్లుగా వున్నాయి.

''సమాధానం చెప్పాలనిపించటం లేదా? అలా చూస్తున్నావేమిటి?'' అడిగాడు. ''ఒకవేళ నేను మానసికంగా నిన్ను గాయపరిస్తే నేను మాట్లాడిందంతా దయచేసి మర్చిపో!''

''నా గురించి మీకు తెలుసా?'' అడిగాను కొద్ది సేపటి తర్వాత.

''తెలుసు'' నెమ్మదిగా అన్నాడు.

''తెలిసి జాలిపడి నన్ను చేరదీయాలనుకుంటున్నారా?''

''కాదు. నీ గురించి, నీ స్వవిషయాల గురించి తెలియక ముందే నీ పట్ల ఆకర్షితుడనయ్యాను. నీతో పరిచయం పెరిగిన తరువాత- నీవు చెప్పకపోయినా నీ విషయాలు తెలుసు. నీ మీద జాలిపడి అని మాత్రం అనవద్దు. నాకు అసహ్యం అలాంటి మాటలు'' చెప్పాడు. మళ్ళీ ఆలోచనలు భయంకరంగా ముసురుకున్నాయ్. ఎటూ నిర్ణయించుకోలేకపోతున్నాను. 'కాదు' అని చెప్పడానికి మనసొప్పుకోవడం లేదు.

''నాకు ఏం చెప్పాలో తెలియటం లేదు'' అన్నాను. అతనితో వున్న ఆత్మీయత ప్రతి మాట వెనుకా తొంగి చూస్తోంది.

''నీవు రచయిత్రివి. ఎన్నో పాత్రలు సృష్టిస్తావు. వాటికి పరిష్కారం ఆ పాత్ర ద్వారా చెప్పిస్తావు. ఇప్పుడు దీనికి పరిష్కారం ఒక రచయిత్రిగా ఆలోచించి ఏం చేయాలో నిర్ణయించు. నీవు ఇంకా-ఇంకా ఎన్నో రచనలు చేస్తావు. నీలో ఆ టాలెంట్ వుంది. నీకు సరి అయిన ప్రోత్సాహం లేదు. కారణం ఏమిటో తెలుసా? బ్రెయిన్‌కి, సెక్స్‌కి చాలా దగ్గర సంబంధం వుంది. నీకు తెలుసా? ఎంతో మంది కవులు. వాళ్ళ వెనుక ఎంత మంది ఆడవాళ్ళతో పరిచయం కలిగితే- అంత మంచి కవిత్వం పుట్టేదట.

నిన్ను కోరుకున్న వారికి నిన్ను అర్పణ చేసుకోవటంలో సిగ్గు పడవలసిన విషయం ఏది లేదు. సెక్స్ ఇష్టమైన వ్యక్తులతో అనుభవించటం తప్పు కాదు. భర్తల చాటున- చాటు మాటుగా వ్యవహారం నడిపి - భర్త వచ్చేసరికి- పతివ్రతా శిరోమణిలాగ కనపడతారే అలాంటి వారిది తప్పు.

చెప్పాలనుకున్న విషయం, చెయ్యాలనుకున్నది నిరభ్యంతరంగా చెయ్యి. ఎవరో ఏదో అనుకుంటారని అనుకుంటే ఇంక జీవితమే వ్యర్థం. 'గడ్డి పూవులు' తలలో పెట్టుకోవడానికి పనికిరావు. కాని దేవుడి పూజకు పనికి వస్తాయి. నిన్ను కాదనుకున్న వ్యక్తి గురించి నీ జీవితాన్ని వ్యర్థం చేసుకోవద్దు. నిన్ను కావాలనుకున్న వ్యక్తికి చేరువ అవ్వటానికి ప్రయత్నించు'' మృదు గంభీరంగా చెప్పిన అతడి మాటలకు నా మనసు చలించింది. కాని నా కళ్ళ ముందు - అతడి భార్య కదులుతుంది. ఆ ఆలోచనే భరించలేనట్లుగా అనిపించింది.

''నేను తోటి ఆడదానికి అన్యాయం చేస్తున్నానేమో అనిపిస్తోంది. నేను అలా చేయలేను'' చెప్పాను.

''ఆడది, అన్యాయం ఉఫ్. అది అంతా ట్రాష్. నాకు ఇలాంటి మాటలు నచ్చవు. ప్రేమ అనేది ఒక్కరికే అంకితం అంటూ పిచ్చి మాటలు కూడా నాకు ఇష్టం లేదు. నా హృదయం విశాలమయినది. అందులో ఎంతమందికయినా చోటు వుంది'' చిలిపిగా నవ్వుతూ అన్నాడు. అతని నవ్వులో నేను శృతి కలిపాను.

''ఇంక వెళదామా?'' లేచి నిలబడుతూ అన్నాడు.

''అంగీకారంగా తల ఊపాను. అతడు నా ఎదురుగా- నా సమీపంగా నిలబడి వున్నాడు. అంత సమీపంగా వున్న అతడిని తలెత్తి చూడలేకపోయాను. అతడు నెమ్మదిగా నా గడ్డం క్రింద చేయి వేసి నా తల పైకి ఎత్తాడు. నేను అతడి కళ్ళల్లోకి సూటిగా చూడలేక పోయాను. నేను గిల్టీగా ఫీలవుతున్నాను. నా ఒళ్ళు వణుకుతున్నట్టుగా వుంది. శరీరం చల్లగా అయ్యింది. అతడి కళ్ళల్లోకి సూటిగా చూడలేకపోతున్నాను. నా పెదవుల మీద- అతని పెదవుల వత్తిడి. నా కళ్ళల్లో కన్నీరు. రెప్పలు మూసుకున్నాను కళ్ళల్లోని కన్నీరు కనపడకుండా. అతడి స్పర్శ నాలో నిద్రపోతున్న యవ్వనాన్ని తట్టి లేపుతుంది. ఎన్ని సం.ల తరువాత నా శరీరానికి అతి దగ్గరగా పురుషుడి స్పర్శ. అతడి రెండు చేతులూ నన్ను అతి దగ్గరగా తీసుకున్నాయి. నా రెండు చేతులూ అతడి వీపు చుట్టూ వేశాను. నా కన్నీరు చెంపల మీదకి జారకుండా. అతడి ఛాతిలో మొహం దాచుకున్నాను కన్నీరు కనపడనివ్వకుండా.

అతడి స్పర్శ భరించలేకపోతున్నాను. నాలో రక్తనాళాలు తెగిపోతాయేమో అన్నట్టుగా వుంది. మనసుని స్పందింపచేసే వ్యక్తి లభించటం వలన అలా వుందా? లేక- ఎన్నాళ్ళ నుంచో నిద్రపోతున్న నా కోరికను తట్టి లేపటం వలన అలా వుందా? నెమ్మదిగా అతడి నుంచి విడి కర్చీఫ్‌తో మొహం తుడుచుకున్నాను. సూటిగా అతడి మొహం చూడలేక- వీధి గుమ్మం వేపు అడుగులు వేశాను. అతడు నెమ్మదిగా నన్ను అనుసరించాడు.

''ఆలోచించు! ఒకవేళ నాతో జీవితాంతం బంధం ఏర్పరుచుకోవాలనుకునేట్లయితే- ఈ రాత్రి నాకు ఫోన్ చేయి!'' చెప్పాడతను విడిపోయే ముందు-

ఆ రోజంతా అతడి ముద్దు ప్రతి క్షణం గుర్తుకు వస్తూనే వుంది. మనసు, శరీరం రెండూ అలజడి పాలయినాయ్.

అతడి స్పర్శ తగిలిన నాకు - ఇన్నాళ్ళ నుంచి ఏమి పోగొట్టుకున్నానో తెలిసింది. మధ్యాహ్నం నుంచి ఏమీ తినలేకపోయాను. ఆకలే లేదసలు. నిద్ర రావటం లేదు. బయట విపరీతమైన వర్షం. నాకు ఇష్టమైన వర్షపు రాత్రులు మళ్ళీ మొదలు అయ్యాయా? నేను చేస్తున్న, చేయబోతున్న ఈ పని సరి అయినదా, కాదా? నన్ను వద్దనుకున్న వ్యక్తి కోసం నా జీవితం వ్యర్థం చేసుకోకుండా - నన్ను కావాలని కోరుకున్న వ్యక్తికి దగ్గర కావడం. కొద్ది గంటలు భయంకరమైన సంఘర్షణ! ఏది తప్పు! ఏది ఒప్పు! చివరకు నా మనసు గెలిచింది! యవ్వనం గెలిచింది- ఈ రాత్రి నిశ్శబ్దంలో- నా శరీరాన్ని స్పందింపచేసిన వ్యక్తికి ఫోన్ చేయాలని పించి ఫోన్ మీద చేయి వేశాను. ఎవరో కొట్టినట్లు అయి ఉలిక్కిపడి చేయి తీసేసాను.

ఈ వర్షపు చలి రాత్రిలో - అతడి కౌగిలిలో ఒదిగి పడుకున్న అతడి భార్యకి నిద్రాభంగం కలిగించటం నిజంగా తప్పేనా?

అవును! ఒకరి సుఖం మరొకరి బాధకు, అశాంతికి చోటివ్వకూడదు. ఫోన్ మీదకు ఇంక నా చేయి వెళ్ళలేదు. చివరకు నా మానవత్వం గెలిచింది. ◆

### చేసినంతా...

సుబ్బన్న వ్యవసాయశాఖని సంప్రదించి దాళ్వా వూడ్చి పండిస్తే పాతిక బస్తాలు రాలింది. దాంతో సలహా చెప్పవచ్చిన వి.ఇ.ఒ.ని "నేను మీటర్లో నలభైనాలుగు మూనలూడ్చి మోస పోయాను. ఇక నుండి మీ మాట వినునుగాక వినను" అని బాధపడ్డాడు.

జరిగిన పొరపాటు పర్ధంచేసుకున్న వ్యవసాయ ఉద్యోగి "మీరు చేసినంతా చదరపుమీటరు ఒకటికి నలభైనాలుగు మూనలు చొప్పున వూడ్చ లేదు. ఒకే ఒక చదరపు మీటరులో అలా వూడ్చేరు. అందుకే దిగుబడి తగ్గింది" అని చేసిన పొరపాటును ఎత్తి చూపేసరికి సుబ్బన్న నిర్ఘాంత పోయాడు.

— మాధవరపు కృష్ణ
తణుకు